# కర్నూలు | నంద్యాల వార్త

31 ఆగస్టు 2025 ఆదివారం పేజీలు 4


## కళాకారులకు అండగా.. టీజీవి క్షేత్రం

**– మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, ఆగష్టు 30, ప్రభాతవార్తః**
కళలను ప్రదర్శించే ప్రతి కళాకారుడికి టీజీవి కళా క్షే త్రం అండగా ఉంటుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. తెలుగుభాష ఉద్యమ పితామహుడు గిడుగు రాం మూర్తి జయంతి సందర ్భంగా 24 గంటల పాటు ఏకదాటిగా సాగే ఏకపాత్రాభినయం పోటీలను ఆయన శనివారం టీజీవి కళాక్షేత్రంలో ప్రారంభించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ నిర్విరామ ఏకపాత్రుల పోటీలు ఏకతాటిగా 24 గంటలు నిర్వహించడం తెలుగు రంగస్థల చరిత్రలో టీజీవి కళాక్షేత్రం నిలిచిపోతుందన్నారు. ఇంతవరకు ఎక్కడా జరిగని తెలుగుబుక్ అఫ్ రికార్డులో నమోదు కానున్నపోటీలను మన కళాక్షేత్రంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమని టీజీ అన్నారు. రోజు రోజుకు ప్రాచీన కళల పట్ల ఆదరణ తగ్గుతుందని దీన్ని పెంపొందించాల్సి న అవసరం ఉందన్నారు. కళల ప్రదర్శనకు అవసరమైన అన్ని హంగులతో టీజీవి కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దామని దీనిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే కళల పట్ల అసక్తి పెంచుకునేలా పాఠశాలల యాజమాన్యాలు కృషిచేయాలని టీజీ వెంకటేష్ కోరారు. పారిశ్రామిక వ్యక్తి బివిరెడ్డి, మాంటిస్సోరి విద్యాసంస్థల అధినేత కెవిఎస్ రాజశేఖర్, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి పుల్లయ్య, తెలుగుబుక్ అఫ్ రికార్డ్స్ చైర్మన్ వెంకటాచారి, టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య పాల్గొన్నారు.



## గణనాథుడి ఆశీస్సులతో.. సుఖసంతోషాలు

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం సమాచార శాఖ కార్యాలయం ప్రాంగణం లో ఏర్పాటు చేసిన పాత్రికేయ గణపతిని జిల్లా కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు..మీ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణనాథుని ఆశీర్వాదంతో ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని కోరారు... అదే విధంగా జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పాత్రికేయ ఉత్సవ గణపతి సమితి సభ్యులు కలెక్టర్ గారికి సన్మానం చేశారు .జిల్లా కలెక్టర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు కె.జయమ్మ, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



# మటన్ (మాయా) జాలం..!

- రోగాలు తెచ్చి పెడుతున్న కల్తీ మాంసాహారం.!
- యథేచ్ఛగా కొనసాగుతున్న కల్తీ దందా
- కుళ్లిన మాంసం అంటగడుతున్న వ్యాపారులు..!
- ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కొరవడిన నిఘా..?
- ఎమ్మిగనూరులో ఆంత్రాక్స్.. అలజడి..?



**వారాంతం వస్తే.. మాంసాహారం విక్రయించే.. దుకాణాలన్నీ కిటకిటలాడుతుంటాయి. పట్టణంలో లక్షల రూపాయల వ్యాపారం సాగుతుంది. ఇష్టమైన మాంసం తెచ్చుకుంటున్నాం. తింటున్నాం. కానీ... అదెంత నాణ్యమైందో చూస్తున్నామా..? అది నిజంగా స్వచ్ఛమైందో లేదో సరి చూసుకుంటున్నారా? అయితే.. ప్రమాదంలో పడినట్టే అంటున్నారు వైద్యులు. ఇవాళ ఎక్కడ చూసినా... కల్తీ మాంస విక్రయం యథేచ్ఛగా కొనసాగుతోంది. అపరిశుభ్ర వాతావరణంలో పెరుగుతున్న కోళ్లు, మేకల్ని వధించి వాటినే అమ్ముతున్నారు. అవి కొని తెచ్చుకుని తిని రోగాల బారిన పడుతున్నారు ప్రజలు. రెస్టారెంట్లు, హోటళ్లలోనూ ఇదే తంతు. యాజమాన్యాలపై పర్యవేక్షణ లేకపోవటం వల్ల నాసిరకం మాంసాన్నే వినియోగదారులకు విక్రయిస్తున్నారు. అప్పుడప్పుడూ అధికారులు వచ్చి తనిఖీ పేరుతో హడావుడి చేసినా... తరవాత షరామామూలే.**

**కర్నూలు ఆగస్టు 30, ప్రభాతవార్త ప్రతినిధి :**

**రోగాలు తెచ్చి పెడుతున్న మాంసాహారం.!**
మన దేశంలో మాంసం వినియోగం పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఇదే ధోరణి కనిపిస్తోంది. భారత్‌లో.. ప్రత్యేకించి తెలుగు రాష్ట్రాల్లో మాంసం విక్రయాలపై పర్యవేక్షణ లోపిస్తోంది. ఎక్కడ చూసినా వ్యాపార ధోరణితో ప్రజారోగ్యం గాలికొదిలేస్తున్నారు. కల్తీలు, నాణ్యత లేని మాంసం, కుళ్లిన సరకు వినియోగదారులకు అంటగడుతున్నారు. అనారోగ్యాలపాలు చేస్తున్నారు. కొవిడ్19 నేపథ్యంలో పౌష్టికాహారం పట్ల శ్రద్ధ పెరిగింది. మాంసంతోపాటు చికెన్, కోడి గుడ్లకు డిమాండ్ పెరిగి పోయింది. ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని పట్టణంల్లో నిబంధనలకి విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. పశుసంవర్ధక శాఖ, పురపాలక సంస్థల కనుసన్నల్లో కొనసాగాల్సి న మాంసం విక్రయాలను పట్టించుకునే దిక్కే కరవైంది.



**యథేచ్ఛగా కొనసాగుతున్న కల్తీ దందా:**
కర్నూలు జిల్లాలోని నగర, మున్సి పాలిటీలో ప్రత్యేకంగా మాంసం మార్కెట్లు ఉండాలన్న నిబంధన అమలుకు నోచు కోవడం లేదు. వ్యాపారులు ఇష్టారాజ్యంగా గొర్రెలు, మేకలు, పశువులను వధిస్తు న్నారు. పట్టణాలలో మాంసం విక్రయాలకు ఓ పద్ధతి లేకపోవడం వల్ల ఎవరికి వారుగా దుకాణాలు తెరిచి మాంసం విక్రయిస్తు న్నారు. వీధుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తున్నారు. పలువురు వ్యాపారులు అత్యాశకు పోయి నాసిరకం, కల్తీ మాంసం విక్రయిస్తున్నారు. అనారో గ్యానికి గురైన గొర్రెలు, మేకలు, చనిపో యిన జీవాలను తక్కువ ధరకు కొనుగోలు చేసి నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతు న్నారు. కల్తీ చేస్తున్నారు. వర్షా కాలం కావడంతో జీవాలకు వివిధ వ్యాధులు సంక్రమించే అవకాశం ఎక్కువగా ఉంటుంది అశుభ్ర వాతావరణంలో జంతువధ చేయడమేగాక, వేర్వేరు ప్రాంతాల నుంచి మృత, అనారోగ్యకర జంతువులను తీసుకొచ్చి, మార్కెట్లో అడ్డగోలుగా విక్రయిస్తుండం ఆందోళనకు తావిస్తోంది. పశువైద్య విభాగం అధికారులకు పురపాలక సంఘం నుంచి నిధులు రాకపోవడంతో వారు పట్టించు కోవడం వదిలేయడంతో వ్యాపారుల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

**కుళ్లిన మాంసం అంటగడుతున్న వ్యాపారులు..!**
మాంసం విక్రయాలను జాతీయ మాంసం నాణ్యత ప్రమాణాల సంస్థ నిపుణులు పరిశీలించి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని తమ నివేదికల్లో పేర్కొంది. లక్షలకుపై..

• వివరాలు 2లో

## ప్రతి బూత్‌లో దొంగ ఓటర్లను గుర్తించండి

**: బూత్‌లెవెల్ ఏజెంట్లకు మాజీ ఎమ్మెల్యే దిశా నిర్దేశం**

**బనగానపల్లె, ఆగష్టు 30, ప్రభాతవార్తః**
ప్రతిబూత్‌లో దొంగ ఓటర్లను గుర్తించాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బూత్ లెవెల్ ఏజెంట్లకు సూచించారు. శనివారం ఆయన స్వగృహం నందు బనగానపల్లె పట్టణ బూత్‌లెవెల్ ఏజెంట్ల సమీక్షసమావేశం ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ దొంగ ఓటరును ఏవిధంగా గుర్తించాలనే విషయంపై వారికి సూచించారు. దొంగ ఓట్లను నివారించి ఓటరుకు సంబంధించి బూత్‌లను నిర్ధారించుకోవాలని పెరిగిన, తగ్గిన బూత్‌ను సరిచూసుకోవాలంటే ఆయన తెలియజేశారు. ఈసమీక్ష సమావేశంలో జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది అబ్దుల్ ఖైర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పట్టణ బూత్ కమిటీ కన్వీనర్లు సభ్యులు పాల్గొన్నారు.



## ఉచిత బస్సు విజయోత్సవ ర్యాలీలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**కొలిమిగుండ్ల, ఆగష్టు 30, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శనివారం స్త్రీ శక్తి మహిళల ఉచిత బస్సు పథకం విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి బీసీ జనార ్ధన్‌రెడ్డికి కొలిమిగుండ్ల ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహిళలు మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆర్టీసి బస్టాండ్ నుండి ర్యాలీగా మహిళలతో బయలుదేరి జమ్ముల మడుగు జంక్షన్, తాడిపత్రిరోడ్డులో నిర్మించిన రాంకో ఫంక్షన్ హాలు వరకు ఈర్యాలీ కొనసాగించిన అనంతరం మహిళల సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడు గతంలో పొదుపు లక్ష్మి గ్రూప్‌లను పెట్టి మహిళలను ఇంటిని బయటకుతీసుకురావడం జరిగింది. వంట గదికే పరిమితమైన మహిళలు ఇప్పుడు దిన దినాభివృద్ధి చెంది బ్యాంకు రుణాలు పొంది స్వయంగా వారే వారి కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకుంటున్నారని మంత్రి బీసీ పేర్కొన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు మహిళల సాధికారతో అన్నివిధాల మహిళలను అభివృద్ధి బాటలో నడిపించాలన న్నదే సిఎం అభిప్రాయం అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలుచేసి ప్రజల మన్ననలుపొందుతుంటే వీటిని చూసి ప్రతిపక్ష వైసీపీ వారు విమర్శిస్తున్నారని వైనాట్ 175 అని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి ప్రతిపక్ష హోదా కూడ కల్పించకుండా ప్రజలు చేశారని మళ్లీ విమర్శించడం ఎందుకని వైసీపీ పార్టీని నిలదీశారు. గత ప్రభుత్వం సంవత ్సరానికి రూ.250లు పెంచి 3 వేలు చేసినవారు. కూటమి ప్రభుత్వం రూ.3 వేల నుండి 4 వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని తెలిపారు. సిఎం చంద్రబాబు సారథ్యంలో పవన్‌కళ్యాణ్ సారథ్యంలో మరియు నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, విఆర్ లక్ష్మిరెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, జయలక్ష్మిరెడ్డి తదితర గ్రామాల టీడీపీ నాయకులు మండల అధికారులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ ఏజెంట్లను.. నియమించుకోవాలి

**: రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జిల్లా కలెక్టర్**

**కర్నూలు, ఆగష్టు 30, ప్రభాతవార్త :**



రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియ మించుకో వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో త్వరలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరుగనుందని తెలిపారు.. బూత్ లెవెల్ ఆఫీసర్ ల నియామకాన్ని పూర్తి చేసి, ట్రైనింగ్ కూడా పూర్తి చేశామని, అదేవిధంగా రాజకీయ పార్టీలు కూడా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. 1200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను హేతుబద్ధీకరించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో కొత్తగా 237 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. క్రొత్తగా ప్రతిపాదించిన పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటు, స్థాన మార్పు, నామకరణ మార్పు మొదలైన వాటికి సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే, నేరుగా నిళివీ లేదా జిల్లా ఎన్నికల అధికారికి ఇవ్వవలసిందిగా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ ,బహుజన సమాజ్ వాదీ పార్టీ డిస్టిక్ ఇంచార్జ్ అరుణ్ కుమార్, తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్. వి. ప్రసాద్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బజారన్న, ఎన్నికలంవిభాగం సూపరిండెంట్ మురళి హాజరయ్యారు.

# డిఐజీ రాకతో.. ముగిసిన సమస్య..!

- షరత్తులతో ముగిసిన గణేష్ నిమర్జనం
- రెండు రోజుల నుండి కొనసాగుతున్న ఉద్రిక్తతకు తెరపడ్డింది
- సమస్య పరిష్కారం కోసం బుడ్డా శేషిరెడ్డి కృషి

**వెలుగోడు,అగష్టు30,ప్రభాతవార్త :**
వెలుగోడు పట్టణంలో శుక్రవారం గణేష్ నిమర్జనం యందు జరిగిన ఇరువర్గా ఉద్రిక్తత సమస్యకు శనివారం సాయంత్రం డీఐజీ కొయ ప్రవీణ్ అదేశాలతో ముగిసింది. శుక్రవారం వెలుగోడులోని ఎస్సీ కాలనీలో ఇరువు వర్గాల పంతాలతో రా త్రి 11 గంటలైన నిమర్జన ం జరగలేదు, సీఎస్ఐ చర్చి వద్ద డప్పులు కొట్టకుండా వెళ్ళాలని ఎస్సీ కాలనీ వాసులు, డప్పులు కొట్టుకుంటూ వెళ్తామని ఉత్సవ కమిటీ సభ్యులు సమస్య ఉద్రిక్తం కావడంతో రంగ ప్రవేశం చేసిన అత్మకూరు అర్డీఓ నాగజ్యోతి, జేసీ విష్ణుచరణ్, ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా ఎంత నచ్చ చెప్పిన ఇరువు వర్గాలు ఏమాత్రం తగ్గకపోగా, గణేష్ విగ్రహాలు తరలించడానికి వచ్చిన ట్రాక్టర్ డ్రైవర్లు ఎక్కడి విగ్రహాలు అక్కడే రహదారి వెంట ట్యాలీలను వద్ది ట్రాక్టర్ ఇంజన్లు తీసుకొని వెళ్ళిపోయ్యారు. అనంతరం కలెక్టర్ రాజకుమారి గనియా రాత్రి అక్కడి చేరుకొని శనివారం తెల్లవారుజాము నుండి విగ్రహాలను నిమర్జనం చేయాలని అదేశాలు ఇవ్వడంతో గ్రామపంచాయితీ,రెవెన్యూ, పోలీసు సిబ్బంది బోయరేవుల గాలేరు నది యందు నిమర్జనం చేశారు. శనివారం పట్టణానికి చెందిన మహిళలు నంద్యాల విశ్వ హిందు పరిషత్ జిల్లా, రాష్ట్ర సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రమౌళేశ్వర్‌రెడ్డి, సాయి, చిలుకూరు శ్రీనివాసులు, లాలం సుధాకర్, జనార్ధన్‌రెడ్డి, భూమా రాజశేఖర్ రెడ్డిలతో కలిసి తమ విగ్రహాలను తమకు ఇవ్వాలని ర్యాలీగా నినాదాలు చేసుకుంటూ పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ధర్నా నిర్వహించారు. అనంతరం అత్మకూరు డీఎస్పీ రామాంజినాయక్ వారి చర్చులు జరిపిన తమ విగ్రహాలు తమకు ఇవ్వాలని, మా విగ్రహాలకు మీరు ఎలా నిమర్జనం చేస్తారని ధర్నా విరమించేలేదన్నారు. వీఎస్‌పీ సభ్యులను కలెక్టర్ దగ్గరకు చర్చలకు పంపడం జరిగింది. కానీ వెలుగోడు చేరుకొని ధర్నా విరమించాలని చెప్పిన ఏమాత్రం









మహిళలు, భక్తులు వినలేదు. సమస్య ఎక్కువ అవుతుందని తెలుసుకున్న ఎస్పీ ఏఎస్పీ గంగాధర్‌బాబును వెలుగోడు పంపించారు. అయన అక్కడి చేరుకొని సమస్యలో ఏలాంటి మార్పు లేకపోవడం డీఐజీ దృష్టి వెళ్ళడంతో అయన బయలుదేరారు.. సాయంత్రం ధర్నా తగ్గుముఖం పడుతున్న సమయంలో బుడ్డా శ్రీకాంత్ రెడ్డి వచ్చి ధర్నాలో భారీ నినాదాలతో భక్తుతో జోష్‌నింపుతూ కొనసాగించారు. అనంతరం వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషిరెడ్డి ధర్నా వద్దకు చేరుకొని సమస్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ నిమర ్జన ం అనేది ఈ సంవత్సరంతో అయ్యేపోయేది కాదని అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించుకుందామన్నారు. గతం కొన్ని ప్రాంతాలల్లో ఇలాంటి సమస్యల వల్ల కొన్ని సంవత్సరాలు ఉత్సవాలకు దూరం కావల్సి వచ్చిందన్నారు. ఎవరో ప్రేరేపించడం వలన తమ జీవితాలను నాశనం చేసుకోవడం సరికాదన్నారు. అనంతరం డీఐజీ కొయ ప్రవీణ్ బుడ్డా శేషారెడ్డి, విశ్వ హిందు పరిషత్ సభ్యులతో చర్చలు చేసి నిమర్జనం చేసుకొండి ఇప్పడే లేక పోతే మంగళవారం చేసుకోవాలని అదేశాలు జారీ చేశారు. దీంతో వినాయక నిమర్జన నిర్వాహకులు అంగరంగవైభవంగా గణేష్ విగ్రహాన్ని భారీ డప్పులతో, బాణాసంచా కాల్చు వివాస ్పదా ప్రార్థన మందిరం మార్గం గుండా గణేష్ విగ్రహాన్ని నిమర్జన ప్రాంతానికి తీసుకొని వెళ్లి నిమర్జం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దాపురం చెరువు క్రింద వరినాట్లకు.. సిద్ధమైన రైతన్నలు

- : అన్నదాత సుఖీభవ అంటూ పచ్చని పంట పొలలో సాగు
- : నాట్లు వేసేందుకు ఉత్సహాంగా ముందుకు వెళ్తూన్న కూలీలు
- : 2400ల హెక్టార్లలో వరి పంట సాగు
- : ఎంఎల్‌ఏ సహకారంతో పంటలకు సాగునీరు పుష్కలం







**ఆత్మకూరు,ఆగష్టు30, ప్రభాతవార్త:**
దేశానికి అన్నంపెట్టే రైతన్న కష్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూడకుండా రైతే రారాజు కావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం జైకిసాన్, అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమం చేపడుతూ రైతన్నల కష్టానికి సాగునీరు పుష్కలంగా అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ముందుకు వెళ్తూంది. ఈ నేపథ్యంలోనే మెట్ట భూములను తడి భూములగా సాగునీరు అందించేందుకు ప్రాజెక్టులు, చెరువులు పూర్తి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వాలు ముందుకు వెళ్తూన్నాయి. ఒకవైపు భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి జలమయంగా మారుతున్న పంట పొలాలు అని చెప్పవచు ్చ. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండల పరిధిలోని బుడ్డా వెంగళరెడ్డి ఎత్తిపోతాల పథకం, సిద్దాపురం చెరువు కట్ట క్రింద దాదాపు 24వేల ఎకరాలకు పైగా రెండు కార్లు పంటలకు సాగునీరు అందించాలనే ఆశయంతో అప్పటి టిడిపి ప్రభుత్వం 2018 సంవత్సరంలో ఎత్తిపోతాల పథకం పూర్తి చేసి ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహాకారంతో చెరువు కట్టకు మరమ్మత్తుల పనుల చేపట్టి రైతుల కళలలో ఆనందం చూసేందుకు రెండు కారు పంటలకు సాగునీరు అందించేందుకు సిద్దాపురం చెరువుకు వెలుగోడు బ్యాలెన్సి ంగ్ రిజర్వాయర్ ద్వారా గత నెలలో నీటిని పంపింగ్ ద్వారా విడుదల చేశారు. రైతులు ఈ విషయాని దృష్టిలో ఉంచుకోని పచ్చని పంటలు సాగు చేసేందుకు ఉత్సహాంగా ముందుకు వెళ్తూన్నారు. అన్నదాత సుఖీభవ అంటూ వరి సాగు పంటలను రైతులు భూమిని అదునుగా చేసుకోని కూలీలతో ఉత్సహాంగా వరి నాట్లు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు మండల పరిధిలోని సిద్దాపురం, సంజీవనగర్ తాండ, వెంకటాపురం, పిన్నాపురం, అమలాపురం, కృష్ణాపురం, ఇందిరేశ్వరం, శ్రీపతిరావుపేట, కురుకుంద, కొట్టాలచెరువు, వడ్లరామాపురంతో పాటు సిద్ధపల్లె, పెద్దఅనంతాపురం, ముష్టపల్లి, నల్లకాల్వ, బాపణంతాపురం, కరివేన గ్రామాలలో రైతులు వరినాట్లు సాగు చేసుకుంటున్నారు. అన్నదాత సుఖీభవ కార ్యక్రమంలో భాగంగా రైతన్నలకు అన్ని విదాలుగా తోడ్పాటు అందించి కూటమి ప్రభుత్వంలో సబ్సీడి విత్తనాలు, ఎరువులు, రైతుల శ్రేయోసు ్స కోసం నిరంతరం పాటుపడుతున్న శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహాకారంతో వరి పంట సాగు మరింత అభివృద్దితో సాగుకు మొగ్గ చూపుతున్నట్ల ్ల పలువురు రైతన్నలు హార్షం వ్యక్తం చేస్తున్నారు. సిద్దాపురం అయాకట్టు క్రింద చుట్టు పచ్చని వరి పంటలు సాగును చూస్తూ రైతన్నలు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆత్మకూరు మండలంలో 2400ల హెక్టార్లలో వరి పంట సాగు.. సిద్దాపురం చెరువు ఆయకట్టు క్రింద 2400ల హెక్టార్లలో వరి పంట రైతులు సాగు చేస్తున ్నట్లు వ్యవసాయశాఖ అధికారుల గణంకాలు తెలుపుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ఎంతో ముఖ్యమైన పంటకు వరిని సాగు చేస్తున్నారు. 6,100 ఎకరాలలో ఈ పంటలను సాగు చేస్తున్నారు. ఒకవైపు మెట్టభూమిగా ఉంటూ వర్షాద్వారం దారనే పంటలు పండేటివి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతన్నల శ్రేయోస్సు కోసం శ్రీశైలం నియోజకవర్గంలో సిద్దాపురం చెరువును అభివృద్ధి చేసేందుకు ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించి రైతన్నలకు సాగునీరు పుష్కలంగా అందించేందుకు కేనాల్స్, తూమ్‌లు, పిల్ల కాల్వలు మరమ్మత్తుల పనులు చేపట్టి రైతన్నలకు సాగునీటికి పుష్కలంగా అందించే విదంగా కూటమి ప్రభుత్వం నియోజకవర్గంలో ముందుకు వెళ్లడంపై పలు గ్రామీణ ప్రాంతాల రైతులు హర్శం వ్యక్తం చేస్తున్నారు.

## విభాగాల మధ్య.. సమన్వయం అవసరం

**: నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్.. కర్నూలు కార్పొరేషన్. ఆగష్టు 30. ప్రభాతవార్త :**
మున్సిపల్ షాపులకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు.. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలు నగరంలో సమస్యల పరిష్కారానికి విభాగాల మధ్య సమన్వయం తప్పనిసరి అని, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను హెచ్చరించారు. శనివారం ఆయన పెద్ద మార్కెట్, వినాయక ఘాట్ వద్ద మున్సిపల్ దుకాణాలు, పరిసర ప్రాంతాలు, కింగ్ మార్కెట్ కమ్యూనిటీ హాల్, కిడ్స్ వరల్డ్ వద్ద డ్రైనేజీ కాలువ ఓవర్‌ఫ్లో సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అవసరమైన మరమ్మత్తు పనులను ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న షాపుల పరిస్థితిని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తరచూ పర్యవేక్షించాలని సూచించారు. అలాగే, బహిరంగ ప్రదేశాల్లో పారిశుద్ధం లోపిస్తే సంబంధిత శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వీడి, ప్రజా సేవలో బాధ్యత, చిత్తశుద్ధి, నిబద్ధతతో వ్యవహరించాలని కమిషనర్ అధికారులను సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డా. విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, సిబ్బంది అనిల్, సుహైల్, రాజు, మన్సూర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో క్రీడా సంబరాలు

**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో క్రీడా అభివృద్ధి : క్రీడలకు అన్ని విదాలుగా ప్రోత్సాహం అందించడమే లక్ష్యం : మేజర్ ధ్యాన్ చంద్ క్రీడలతోనే నేటికి ఆదర్శం : స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ టిడిపి మైనార్టీ సీనియర్ నాయకుడు పస్పిల్ మున్నా**






**ఆత్మకూరు, ఆగష్టు 30, ప్రభాతవార్త :** చదువుతో పాటు విద్యార్థినీ, విద్యార్థులకు క్రీడలో అన్ని విదాలుగా ప్రోత్సాహం అందించి జాతీయ స్థాయిలో బహుమతులు సాధించే విదంగా ఆత్మకూరు ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లుగా నిలిచిందని స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, రైల్వేవాలీబాల్ కోచ్ మున్ని క్రిష్ణయాదవ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సె క్రటరి పఠాన్ నాగూర్‌ఖాన్, స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్, లెవెల్ 2కోచ్ నక్క శ్రీనివాస్‌యాదవ్, 8వ వార్డు టిడిపి సీనియర్ నాయకులు కౌన్సిలర్ మిట్టకందాల మహ్బూతుల్లాలు అన్నారు. శనివారం పట్టణంలోని నంద్యాల టర్నింగ్ నుంచి విద్యారు ్థలు, క్రీడాకారులతో జాతీయ జెండతో సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ 1928 - 1932, 1936లో భారత దేశానికి బంగారు పథకాలు సాధించి ద్రోణచార్య అర్జున ఆవార్డును పోందిన చరిత్ర క్రీడలకు దక్కిందని కొనియడారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ద్యాన చంద్‌ను స్మరించుకుంటూ పట్టణంలో ర్యాలీగా నిర్వహించడం జరిగిందని అన్నారు. క్రీడాకారులకు అన్ని విదాలుగా ప్రోత్సహం అందించేందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారం నిలచిందని కొనియడారు. క్రీడలో ఉత్సహంగా ఉన్న విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇచ్చే విదంగా క్రీడలు అందుబాటులో ఉన్నాయన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అర్హత పొందిన క్రీడా రంగాన్ని అభివృద్ది దిశగా నడిపిస్తూ క్రీడాకారులకు బాసటగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ ఆథారిటి చైర్మన్ అనిమిని రవినాయుడు అని కొనియడారు. రాబోయో రోజులో క్రీడా కార్యక్రమాలు చేపట్టే విదంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వివరించారు. ర్యాలీలో జాతీయ జెండాను నారాయణ విద్యావిహార్ పాఠశాల కరస్పాండెంట్ గంజిరాజశేఖర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్రీడా కారులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర యంలో ఎన్నో క్రీడలను నిర్వహించి గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎన్నో బహుమతులు, విజయాలు క్రీడాకారులు సాధించే విదంగా ప్రోత్సాహం అందిస్తున్న ప్రతి ఒక దాతకు పేరుపేరున స్పోర్ట్స్ క్లబ్ తరపున పస్పిల్ మున్నా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ షాబుద్దిన్, స్టేడియం ఇంచార్జ్ జునైద్‌బాష, ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు దేవానంద్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మండల అధ్యక్షుడు రవీంద్రబాబు, స్పోర్ట్స్‌క్లబ్ కమిటి సభ్యులు హాసిప్‌బేగ్, సాధిక్, నూర్‌బేగ్, మహెబుబ్, ఖాజాహుసేన్, నసదుల్లా, జయకృష్ణ, పద్మావతి, నలంద, చైతన్య, నారాయణ, ప్రవేట్, ప్రభుత్వ పాఠశాలల యాజమాన్యలు, క్రీడాకారులు తదితరులు పాల్గోన్నారు.

# మటన్ (మాయా) జాలం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** జనాభా ఉన్న జిల్లా పరిధిలోని మాంసం మార్కెట్లపై పర్యవేక్షణ, నియంత్రణ లేకపోవడం వల్ల వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు వైద్యులు తేల్చారు. చనిపోయిన మేకలు, గొర్రెలను సైతం ఇళ్లు, దుకాణాల వద్దనే ప్రాసెస్ చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అమ్ముడుపోగా మిగిలిన మాంసం ఫ్రిజ్ లో నిల్వచేసి విక్రయిస్తున్నారు. నిల్వచేసిన మాంసంలో బ్యాక్టీరియా వృద్ధి చెంది, మాంసం కండరాలు కుళ్లిపోయి ఆహారం కలుషితమవుతోంది. ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కొరవడిన నిఘా..? వెటర్నరీ విభాగం అధికారులు ఆమోద ముద్ర వేసిన జంతు కళేబరాల నుంచే మాంసాన్ని కొనుగోలు చేయాలని సూచిస్తున్నా...వినియోగదారులు పట్టించుకోవటం లేదన్నది మరో వాదన. లెక్కకైతే...అధికారిక కబేళాల్లో వధించిన మేక, గొర్రె పొట్టేలు, గొడ్డు మాంసాన్ని మాత్రమే ఉపయోగించాలి. కానీ...అంత తీరిక, ఓపిక ప్రజలకు ఉండటం లేదు. రుచి కోసం ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారు. నిజానికి...ప్రతీ మాంస విక్రయ దుకాణంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి. బిల్లింగ్ మిషన్ కూడా ఏర్పాటుకు ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఆన్‌లైన్ బిల్లింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎన్ని గొర్రెలు, మేకల్ని వధించారు..? ఎన్ని కిలోల మాంసం విక్రయించారు అన్న లెక్కలు తేలతాయి. కానీ ప్రాణాలతో చెలగాటమాడే వారిపై నిఘా లేకపోవడంతో మాంసం దుకాణా దారులు కల్తీ మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్తీ మాంసం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎమ్మిగనూరులో ఆంత్రాక్స్.. అలజడి..? కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని 1, 2 వార్డులలో ముగ్గురికి ఆంత్రాక్స్ వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఈ విష యమై ఇప్పటికే ప్రభుత్వం నుంచి డీఎంహెచ్‌వో కార్యాలయానికి తగిన చర్యలు చేపట్టాలని ఓ లేఖ అందినట్లు సమాచారం. ఎమ్మిగనూరు ప్రాంతం లో ఇటీవల కొందరు గొర్రె మాంసం తిని తీవ్ర అనారోగ్యం బారిన పడటంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు రక్తనమూనాలు సేకరించి, ల్యాబ్లో పరీక్షించగా ముగ్గురిలో ఆంత్రాక్స్ అనుమానిత లక్షణాలను గుర్తించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యాధి జంతువుల నుంచి మనుషులకు సోకుతుంది. 202425లో ఆదోని, ఎమ్మిగనూరు ప్రాంతాల్లోని గొర్రెల్లో ఆంత్రాక్స్ నిర్ధారణ అయిందని ఓ పత్రికలో న్యూస్ వైరల్ అవుతుంది. తాజాగా మరోసారి ఆంత్రాక్స్ అనుమానిత కేసులు జిల్లాలో అలజడి రేపుతున్నాయి. దీంతో ఎమ్మిగనూరు శివన్న నగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన అర్బన్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వీణా కి ఫోన్ చేసి వివరణ కోరగా ఎమ్మిగనూరు లో ఆంత్రాక్స్ వ్యాధి లక్షణాలు కలిగిన వ్యక్తులు ఏవరు లేరని, రిపోర్ట్ నెగిటివ్ వచ్చిందని, ఎమ్మిగనూరు ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు.

# అయ్యప్ప స్వామి సమీపంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**: బీసీ రాజారెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు : బీసీ రాజారెడ్డితమ సొంత నిధులతో రూ..4 లక్షల విలువచేసే ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు**

**బనగానపల్లె రూరల్, ఆగష్టు 30, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణ శివారులోని బేతంచెర్ల రహదారిలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి గుడి దగ్గర రూ..4 లక్షల విలువచేసే ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను బీసీ రాజారెడ్డి తమ సొంత నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. అయ్యప్ప స్వామి భక్తులకు, పట్టణ ప్రజలకు,ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ఈ ప్రాంతంలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా బీసీ రాజారెడ్డి పూజ కార్యక్రమం అనంతరం మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ప్రజల ఆరోగ్య దృశ్య శుద్ధ జలం అందించాలన్న సంకల్పంతోనే చాలాచోట్ల సొంత నిధులతోనే మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగానే అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ ప్లాంట్ కు కరెంట్ బిల్లుతోపాటు నిర్వాహన మొత్తం కూడా తన సొంత నిధులతోనే చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే అయ్యప్ప స్వామి కమిటీ వారి కోరిక మేరకు అయ్యప్ప స్వామి గుడిలోకి కూడా మినరల్ వాటర్ సౌకర్యం కల్పించడమైనది, అయ్యప్ప స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ఎంతో మంది ప్రజలకు, మెకానిక్ షెడ్లు వారికి, ప్రయాణికులకు, పాదచారులకు ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి తెలిపారు. మునుముందు ప్రార్థన మందిరాలకు కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా, అవసరమైన మేరకు వాడుకోవాలని బీసీ రాజారెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమంలో బొబ్బల బాల తిమ్మారెడ్డి, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మోలిశ్వర్ రెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి,బొబ్బల రామమద్దిలేటి రెడ్డి,మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళి మోహన్ రెడ్డి, బీసీ మదనభూపాల్ రెడ్డి, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, సంగు శంకేశ్వర్ రెడ్డి, బత్తుల నారాయణ రెడ్డి,అయ్యప్ప స్వామి సొసైటీ వారు తదితరులు పాల్గొన్నారు.

# బి క్యాంప్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో నేత్రదాన పక్షోత్సవాలు

**కర్నూల్ హాస్పిటల్, ఆగష్టు 30, ప్రభాతవార్త :**



ఉదయం కర్నూలు నగరంలోని బి.క్యాంప్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్.సంధ్య రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నేత్రా దాన పక్షోత్సవాలపై అవగాహన కల్పించినారు. సర్వేంద్రియనం నయనం ప్రధానం అంటారు. అంతటి కళ్లను మరణించక మట్టిపాలు చేసెకంటే దానం చేయడం ఉత్తమం అని తెలిపారు. పుట్టిన ప్రతి వ్యక్తి చనిపోయిన తరువాత ఎవారైనా నేత్రా దానం చేయవచ్చునని అన్నారు, వ్యక్తి మరణించిన తరువాత కళ్లను దానం చేస్తే,ఆ కళ్ళు మరొకరి జీవితంలో వెలుగును ప్రసాధిస్తాయి,దాతల కళ్ళు పునర్జన్మను సంతరించుకొని అంధకారాన్ని పారద్రోలే కాంతి పుంజంగా మారుతాయి అని తెలిపారు. దానాలలో నేత్రదానం గొప్పదని ప్రతి ఒక్కరూ పెద్ద మనస్సుతో ముందుకు వచ్చి అంధుల జీవితల్లో వెలుగులు నింపాలని తెలిపారు.నేత్రా దానం అవశ్యకతను తెలియజేస్తూ ఈ నెల అగస్ట్ 25 నుండి సెప్టెంబర్ 8 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పెరుగు శివారెడ్డి ప్రభుత్వ ప్రాంతీయ కంటి వైద్యశాల నందు నేత్రా నిధి ఏర్పాటు చేయడం జరిగింది ఈ నేత్రాలను సేకరించడానికి ఒక బృందమును ఏర్పాటు చేసినారు,చనిపోయిన వెంటనే 6 గంటలలోపు 9849903116 గాని లేదా 9640692299 నెంబర్ లకు తెలియజేయాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్.ఇందిరా శాంతి ,లెక్టరర్ సోమశేఖర్ మరియు కౌన్సెలర్ శంకర్, మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# 31న పదవి విరమణ

**బనగానపల్లె, ఆగష్టు 30, ప్రభాతవార్తః**





బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు తెలుగు అధ్యాపకులుగా పనిచేస్తున్న తుమ్మల డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, గణితశాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న రూపనగుడి బాబునాద్ నేడు పదవి వీరమణ చేయుచున్నారని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లలిత మాట్లాడుతూ పదవి విరమణ చేయుచున్న సందర భ్ంగా సెప్టెంబర్ 1 సోమవారం 10.30 గంటలకు అత్మీయ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 1996లో కర్నూలు జిల్లాలో ఉస్మానియా డిగ్రీ కళాశాల నందు తెలుగు అధ్యాపకులుగా తుమ్మల డాక్టర్‌సూర్యనారాయణరెడ్డి అక్కడ విధులు నిర్వహించారు. ఉస్మానియా డిగ్రీ కళాశాలలో 25 సంవత ్సరాలు విధులు నిర్వహించి అక్కడి నుండి బదిలీ అయిన నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీ అయ్యారు. డిగ్రీ కళాశాలలో ఐదు సంవత ్సరాలు విధులునిర్వహించారు. 30 సంవత ్సరాలు సుదీర్ఘకాలంగా తెలుగు అధ్యాపకులు విధులు నిర్వహించారు. అలాగే గణితశాస్త్ర అధ్యాపకులు రూపనగుడి బాబునాథ్ తెలంగాణ రాష్ట్రంలో నాగుర్ కర్నూలులో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు గణితశాస్త్ర అధ్యాపకుడిగా మూడు సంవత ్సరాలు విదులు నిర్వహించిఅక్కడి నుండి కోవెలకుంట్ల పట్టణం నందు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు 7 సంవత ్సరాలు విధులు నిర్వహించిన అనంతరం కోవెలకుంట్ల పట్టణంలో ఉన ్న ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ప్రమోషన్ రావడం జరిగింది. డీగ్రీ కళాశాలలో గణితశాస్త్ర అధ్యాపకునిగా 6 సంవత ్సరాలు విధులు నిర్వహించిన అనంతరం నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 సంవత ్సరాలు విధులు నిర్వహించి అక్కడి నుండి బదిలీపై కోవెలకుంట్ల పట్టణంలో ఉన్న డిగ్రీ కళాశాల యందు ఐదు సంవత ్సరాలు విధులు నిర్వహించి అక్కడి నుండి బదిలీ అయి బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గణితశాస్త్ర అధ్యాపకునిగా రెండు సంవత ్సరాలు విధులు నిర్వహించారు. ఆయన 29 సంవత ్సరాలు సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు.

# ప్రజా సేవకు సర్పంచ్.. విద్యార్థులకు ఉపాధ్యాయురాలు..

**: సర్పంచ్‌గా ఉంటూ మెగా డిఎస్సీలో ఉద్యోగం : భర్త ప్రోత్సాహంతో చదువుతో పాటు ప్రజా సేవకు అంఖితం : అక్షరాలు దిద్ది ఎంతో మంది విద్యార్థులకు భవిష్యత్ బాటలు వేసే ఉపాధ్యాయురాలు : నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన కృష్ణాపురం సర్పంచ్ సంధ్యారాణి : గ్రామంలో అందరికి ఆదర్శంగా నిలిచిన వైసిపి యువ నాయకుడు లక్ష్మిరెడ్డి**

**ఆత్మకూరు, ఆగష్టు30, ప్రభాతవార్త :**



రాజకీయంలో గ్రామానికి ప్రజా సేవ చేస్తూ తల్లిదండ్రులు చదివించిన చదువును వృదా చేయకుండా కష్టపడి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్య సాధనతో శిక్షణ తీసుకోని భర్త ప్రోత్సాహంతో ఉన్నత చదువులు చదివి మెగా డిఎస్సీలో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం సాధించి నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్ సంధ్యారాణి ఆమె భర్త వైసిపి యువ నాయకుడు లక్ష్మిరెడ్డిలు ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన మేము ఉన్నామంటూ ముందుకు వెళ్తూ నేడు విద్యార్థినీ, విద్యార్థులకు అక్షరాలు దిద్దించి బావితరాలలో విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసే విదంగా ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరిస్తున్నారు. ఈ నేపధ్యంలోనే కష్టపడి చదివి ప్రభుత్వ ఉదో ్యగురాలుగా గుర్తింపు తెచ్చుకోని గ్రామంలో నెలకొన్న యువతి, యువకులకు అందరికి సర్పంచ్‌గా ఉంటూ చదువు ఉంటే ఏదైన సాధించవచ్చు. అనే విషయాని గుర్తు చేశారు. రాబోయో బావితరాలకు ఉజ్వల భవిష్యత్‌ను అందించేందుకు ఉపాధ్యాయురాలుగా విద్యార్థులకు చదువు చెప్పే సరస్వతిగా ఉంటూ గ్రామ ప్రజా సేవలో సర్పంచ్‌గా బాధ్యతగా వ్యవహరించి రాత్రి పవలు కష్టపడి చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ముందుకు వెళ్తాన్నారు. ఈ ఇద్దరు ఆదర్శ దంపతులుగా ఉండి భార్య చదువును వృదా చేయకుండా ఆమెకు అన్ని విదాలుగా ప్రోత్సాహం అందించి ఉద్యోగం సాధించేంత వరకు మెగా డిఎస్సీలో విజయం సాధించిన సంధ్యారాణి నేటి యువతరానికి కృష్ణాపురం వైసిపి సీనియర్ యువ నాయకులు లక్ష్మిరెడ్డి ఆదర్శంగా నిలిచారు.

# ప్రధానోపాధ్యాయురాలు జీవలత సేవలు అభినందనీయం

**నంద్యాల టెక్కె, 30 ఆగష్టు, ప్రభాతవార్త:**




ఉపాధ్యాయ వృత్తిలో ప్రధానోపాధ్యాయురాలుగా జీవలత అందించిన సేవలు అభినందనీయమని ప్రముఖులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పీజీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎంఎఫ్ఎస్.జీవలత పదవీ విరమణ సందర్భంగా ఎస్పీజీ పాఠశాల మైదానంలో శనివారం పదవీ విరమణ సన్మాన సభ ఏర్పాటు చేశారు. సన్మానసభకు నంద్యాల దయాసిస్ బిషప్ రెవ.సంతోష్ ప్రసన్న కుమార్, మాజీ బిషప్ రెవ.డా.పుష్పాలలిత, టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్‌తో పాటు ప్రముఖులు ముఖ్యఅతిథులుగా పాల్గొని బర్డ్స్ సంస్థ డైరెక్టర్ వి.పాల్ రాజారావు, జీవలత దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 38ఏళ్ల పాటు సర్వీసులో కొనసాగుతూ ఉపాధ్యాయురాలిగా, ప్రధానోపాధ్యాయురాలిగా విధులను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించారని ప్రధానోపాధ్యాయురాలు జీవలతను కొనియాడారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ వృత్తిలో భాగమని పదవీ విరమణ తర్వాత కూడా జీవలత సేవలను కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్పీజీ పాఠశాల సిబ్బంది, బర్డ్స్ సంస్థ సిబ్బంది, పాల్గొన్నారు.

# దేవనకొండ ఏపీఎంగా బి.మాదుల లక్ష్మమ్మ

**– బాధ్యతలు చేపట్టిన ఏపీఎం**

**దేవనకొండ, ఆగష్టు30, ప్రభాతవార్త;**



దేవనకొండ ఏపీఎంగా శనివారం బి.మాదుల లక్ష్మమ్మ బాధ్యతలు చేపట్టారు. ఈమె కల్లూరు మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఆమెకు సిబ్బంది శాలువా, పూలమాలలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సమస్యలు ఉన్న వారు నేరుగా తనదృష్టికి తీసుకురావాలన్నారు. మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవొద్దన్నారు.

# విష జ్వరాల నుండి ప్రజల ప్రాణాలను రక్షించండి

**పత్తికొండ, ఆగష్టు 30, ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ గ్రామాలలో గత 15 రోజులుగా కురిసిన భారీ వర్షాలకు డ్రైనేజీ కాలువలు నిండిపోవడంతో నీరు నిలువ చేరి ఆపరిశ్రుభంగా మారడంతదో దోమలు వ్యాప్తి చెంది నందు వలన ప్రజలు వ్యాధుల భారిన పడుతున్నారని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మేజర్ గ్రామపంచాయితీ అధికారి చెన్నయ్యకు సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యు.కారుమంచి, పట్టణ కార్యదర్శి ఎన్.రామాంజనేయులు మాట్లాడుతు గ్రామాల్లో చాలమంది ప్రజలు చిన్న పిల్లలు డెంగ్యూ మలేరియా లక్షణాలతో చాల మంది భయభ్రాంతలకు గురి అవుతున్నారన్నారు. కావున ప్రభుత్వం వెంటనే హెల్త్ బృందాన్ని ఏర్పాటు చేసి గ్రామాలలో వైద్య చికిత్సలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్దవీరన్న, సుల్తాన్, పట్టణ సహాహాయ కార్యదర్శి ఎం.ఖాన్. ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన పథకం ద్వారా పనిముట్లు పంపిణీ

**హోళగుంద, ఆగస్టు 30, ప్రభాతవార్త :**



విశ్వకర్మ యోజన పథకం ద్వారా పనిముట్లు పంపిణీ చేసినట్లు మాజీ మండల అధ్యక్షులు ప్రసాద్ అన్నారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ యోజన లో భాగంగా ట్రైనింగ్ పొందిన వారికి స్థానిక పోస్ట్ ఆఫీస్ వద్ద వివిధ కులాలకు చెందిన వారికి పనిముట్లలో భాగంగా రజకులకు వాషింగ్ మిషన్ ఇస్త్రీ పెట్టి పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ బ్రాంచ్ మేనేజర్ ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీకి మండల నాయకులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిదానంద జనరల్ సెక్రెటరీ ఉల్లిగన్న, ఎస్సి మార్చా అధ్యక్షుడు శివరాజ్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# స్వామివారి దర్శనానికి వెళ్తు మృత్యుఒడిలోకి

**బనగానపల్లె, ఆగష్ట 30, ప్రభాతవార్తః**



శనివారం ఆర్ఎస్ రంగాపురంలో ఉన్న మద్దిలేటి స్వామి దర్శనానికి వెళ్తు రోడ్డు ప్రమాదంలో మృత్యుఒడిలోకి చేరిన విషాదఘటన చోటుచేసుకుంది. మండంలోని యాగంటి నుండి మద్దిలేటి స్వామికి వెళ్లె కటికవాని కుంటలో ఘటనచోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లి పెద్దముడియం గ్రామానికి చెందిన భక్తులు శనివారం స్వామివారి దర్శనం కోసం కటివానికుంట గ్రామ రోడ్డు మార్గంలో వెళ్తుండగా మార్గమధ్యలో అదుపుతప్పి ఆటో బోల్తాపడింది ఈప్రమాదంలో శివమ్మ (68) అనే మహిళ మృతిచెందగా ఆటోలో ప్రయాణిస్తున్న మరికొందరికి గాయాలు అయ్యాయి. సంఘటనపై బనగానపల్లె పోలీసులు కేసు నమోదుచేసుకొని క్షతగాత్రులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో మెరిసిన హోళగుంద విద్యార్థులు

**హోళగుంద, ఆగస్టు 30, ప్రభాతవార్త :**




జాతీయ క్రీడా దినోత్సవం ను పురస్కరించుకొని వ్యాయాము ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదోని లో నిర్వహించిన జోనల్ స్థాయి ఆటల పోటీలలో హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రధాన ఉపాధ్యాయులు కబీర్ సబ్ తెలిపారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ బాలికల విభాగము కబడ్డీ పోటీలలో 12 టీములు పాల్గొనగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు మొదటిస్థానంలో నిలిచారన్నారు అదేవిధంగా 4 100 మీ. రిలే బాలికల విభాగం నందు 3వస్థానం,4 400 మీ.రిలే బాలికల విభాగం నందు 2వ స్థానం,400 మీ నందు విద్యార్థిని యశోద రెండవ స్థానంలో నిలిచింది.100 మీ., 400 మీ. రన్నింగ్ నందు విద్యార్థి దేవేంద్ర 3, 2 వ స్థానాల్లో నిలిచారాన్నారు పాఠశాల యాజమాన్య కమిటి చైర్మెన్ ద్వారక నాథ్, ప్రధానోపాధ్యాయుడు కబీర్,పి డి మహబూబ్ బాషా, పాఠశాల సిబ్బంది గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# దళిత కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు

**-దళిత చట్టాలపై అవగాహన**

**బనగానపల్లె, ఆగష్టు 30,ప్రభాతవార్తః**



ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటి అదేశాల మేరకు బనగానపల్లె జూడిషియల్ సివిల్ న్యాయమూర్తి ప్రతిమ అధ్వర్యంలో శని వారం బనగానపల్లె పట్టణంలో ఎస్సీ కాలనీ, తెలుగు పేట నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం మరియు మాధక ద్రవ్యాల నిరోధక చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి యాక్టు, ర్యాగింగ్ చట్టంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహాలు చేస్తే తల్లిదండ్రులపై, ప్రొత్సహించిన వారిపై కేసులు నమోదుచేస్తామని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, అకృత్యాలు, బాల్యవివాహాలపై దళిత గిరిజనులపై దాడులు, అరికట్టాలంటే దళిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు తులశీశ్వరమ్మ, అజాం వుశన్, అల్లా వుద్దిన్, ముజఫర్, బనగానపల్లె సిఐ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్..

**- అభివృద్ధికి పునాది విద్యనే - తల్లిదండ్రులు సంపాదించే ప్రతి రూపాయి పిల్లల చదువు కోసమే వినియోగించుకోవాలి**
**- ఉపాధ్యాయులుగా ఎంపికైన 8 మందికి సన్మానం - ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ**



**దేవనకొండ, ఆగస్టు30, ప్రభాతవార ;** నేటి ప్రపంచంలో విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని కప్పట్రాళ్ల దత్త పుత్రుడు, ఐపీఎస్ అధికారి ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో మెగా డీఎస్సీలో 8 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక య్యారు. వీరిలో రాజేశ్వరి, శ్రీరాములు, మర్యాద రామకృష్ణ, అయేషా, రామానాయుడు, మల్లేష్, రామాంజనేయులు, ఉపేంద్రగౌడ్‌లతో పాటు 2018 డీఎస్సీలో ఎంపికైన శ్రీరాములు, బడేసాబ్ వారి తల్లిదండ్రులను దుశ్శాలువాలు, పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాల్ల బొజ్జమ్మ, గ్రామ సర్పంచ్ చెన్నమనాయుడు, గ్రామపెద్ద మల్లికార్జునలు వారిని సన్మానించారు. ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ గ్రామస్తులు మదయపానానికి, వ్యసనాలకు దూరంగా ఉండి సంపాదించే ప్రతి రూపాయి ఆదా చేసి పిల్లల చదువులకు ఉప యోగించాలన్నారు. గ్రామంలో వంద మహిళా పొదుపు సంఘాలు ఉండగా ప్రస్తుం రూ.15 లక్షల వరకు రుణాలు తీసుకునే స్థాయికి వచ్చాయన్నారు. బ్యాంకు సేవలను వినియోగించుకుని ప్రతిఒక్కరూ అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమంపై ప్రతిఒక్కరికీ చైతన్య పరుస్తున్నట్లు తెలియజేశారు. తల్లిదండ్రులు పిల్లలను వలసలకు తీసుకెళ్లకుండా పాఠశాలలోనే ఉండేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్య ద్వారానే ఉన్నతాభివృద్ధికి నాంది అని తెలిపార. గ్రామం నుంచి ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఎదిగి మన గ్రామ కలను నెరవేర్చాలన్నారు. అభివృద్ధికి పునాది



విద్యనే అని చెప్పారు. రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ కప్పట్రాళ్ల గ్రామం నుంచి 8 మంది ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. గ్రామస్తులు పిల్లలను బాగా చదివించుకోవాలన్నారు. ఉపా ధ్యాయులుగా ఎంపికైన వారు మాట్లాడుతూ ఐపీఎస్ అధికారి ఆకె రవికృష్ణ కర్నూలు జిల్లా ఎస్పీగా పని చేస్తున్న సమయంలో గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పరిచాడన్నారు. గ్రామ రూపురేఖలు మార్చారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్తున్నామన్నారు. అలాగే ఐజీ ఆకె రవికృష్ణ పుట్టిన రోజు సందర్భంగా గ్రామస్తుల సమక్షంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐ వంశీనాథ్, వెల్దుర్తి ఏఓ అక్బర్‌బాషా, సర్పంచ్ చెన్నమ నాయుడు, ఎంపీటీసీ రూపమ్మ, సే ట్రీస్ ప్రోగ్రాం మేనేజర్ నారాయణ, గ్రామపెద్దలు మల్లికార్జున, ఎల్ఐసీ రాజు, గొర్ల సుంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు

**రుద్రవరం, ఆగస్టు 30, ప్రభాతవార్త :**



సచివాలయ సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సచివాలయ డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి.శివారెడ్డి, ఎంపిడిఓ భాగ్యలక్ష్మి అన్నారు. వారు శనివారం మంలంలోని ముత్తలూరు, చందలూరు, ఆలమూరు గ్రామ సచివాలయాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా అన్ని సర్వేలను తనిఖీ చేసి సచివాలయసిబ్బందికి సూచనలు అందించారు. సమీక్షాసమావేశం నిర్వహించారు. చందలూరు గ్రామంలో సేవామిత్రను తనిఖీ చేసి పారిశుద్ధ్యంపై సూచనలిచ్చారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. వారి వెంట సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## బ్యాంకు ఖాతా నుంచి రూ.లక్ష పోగొట్టుకున్న గడివేముల వ్యక్తి

**- ఎలాంటి లింకులు ఓపెన్ చేయకుండానే బ్యాంకు ఖాతా నుంచి రూ.లక్ష మాయం**

**గడివేముల, ఆగస్టు30, ప్రభాతవార్త;**
సైబర్ నేరగాళ్లు యూపీఐ ట్రాన్సాక్షన్ ద్వారా బాధితుడు ఎటువంటి లింకులు ఓపెన్ చేయకుండానే ఓ వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి సైబర్ నేరగాళ్లు వాటంతట వారే రూ.లక్ష కాజేసిన ఘటన మండలకేంద్రమైన గడివేములలో శనివారంనాడు చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.... గడివేముల గ్రామ ప్రధాన పూజారి కొండూరి ఆదినారాయణశర్మ తన ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఖాతాలో రూ.లక్ష ఇన్సూరెన్స్ పాలసీ కట్టుకునేందుకు నిల్వ ఉంచుకోగా శనివారంనాడు ఉన్నట్లుండి యూపీఐ ట్రాన్సాక్షన్ ద్వారా రూ.లక్ష సైబర్‌నేరగాళ్లు కాజేశారని బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధితా మాట్లాడుతూ తాను ఎలాంటి లింకులు కానీ ఏపీకే ఫైల్స్ కానీ డౌన్‌లోడ్ చేయలేదని, తాను ఎవరికి డబ్బులు పంపించకపోయినప్పటికీ యూపీఐ ట్రాన్సాక్షన్ వాటంతటవే జరిగాయని వాపోయాడు.

## రూ.89.40 లక్షల బిల్లు ఎక్కడ..?

**ఆస్పరి, ఆగస్టు 30, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో నిర్వహించిన టమోటా, కూరగాయల మార్కెట్ వేలం హోరాహోరిగా సాగింది. ఈ వేలం పాటను ఎంపిడివో గీతావాణి ఆధ్వర్యంలో సర్పంచ్ శ్రీనువాసులు అధ్యక్షతన జరిగింది. సర్కారి వారి పాట 62 లక్షలతో ప్రారంభించిన వేలం చివరికి బాట తిక్కయ్య రూ.89.40లక్షలకు వేలం పాట పాడి దక్కించుకున్నాడు. ఈ వేలం పాటలో బాట తిక్కయ్య, బాట వీరేష్, గిత్త నల్లన్న, చింతమాను కృష్ణ, చాకలి బాలరంగడు, వేలం పాటలో పాల్గొన్నారు. గత ఏడాది రూ.60.86 వేలకు పోగా ఈ ఏడాది రూ.89.40 లక్షలకు పోయింది. పాడిన మొత్తంలో 25శాతం గ్రామ అభివృద్ధికి రూ.22.35లక్షలు తీసి వేయగా రూ.67.5 లక్షలుపంచాయితీకి చెల్లించాలన్నారు. వేలం పాటలో ఎలాంటి గొడవలు జరగకుండా సి.ఐ.గంగాధర్ 20 మంది పోలీసులతో భంధోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ విజయభాను, పంచాయితీ కార్యదర్శిలు ఆంజనేయులు, విజయరాజు, సురేష్, వెంకటేష్, గ్రామ పెద్దలు వెంకటేష్, మహేష్, పెద్దయ్య, బాట వీరేష్ పాల్గొన్నారు.

## నందికొట్కూరును కర్నూలు జిల్లాలో కలపాలి

**నందికొట్కూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త :**




గతంలో ఉన్న ప్రకారం నందికొట్కూరును కర్నూలు జిల్లాలో కలపాలని నంద్యాల జిల్లాలో కలుపడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కావున నంద్యాల వద్దు కర్నూలు కావాలి అనే నినాదంతో ఆంధోళనలు చేపడుతామని డెమోక్రటిక్ స్టూడెంట్ యూని యన్ నాయకులు తెలిపారు. శనివారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా యూని యన్ కార్యదర్శి వేటూరి రంగస్వామి మాట్లాడుతు గత వైసిపి ప్రభుత్వం నందికొట్కూరు ప్రజల అభిప్రాయాలను పరిగణంలోకి తీసుకొనకుండా ఇష్టానుసారంగా 30 కి.మీ,లో ఉన్న కర్నూలును కాదని 60 కి.మీ.దూరంలో ఉన్న నంద్యాలలో కలిపారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రధాన ఆస్పత్రులకు వెళ్ళాలంటే ఆర్థిక పరమైన సమస్యలు, సమయపాలన ఇబ్బందులు వస్తున్నాయని వారుమ ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే కర్నూలు జిల్లాలో నందికొట్కూరును కలపాలని లేని పక్షంలో ప్రజలను, విద్యార్థులను కలుపుకొని ఆంధోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. షాకీర్,రియాజ్, పవన్, ఆఫ్రిద్, రాజు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో ఈడబ్ల్యూఎస్.క్యాస్ట్ సర్టిఫికెట్ల గోల్‌మాల్

**పత్తికొండ,ఆగస్టు 30,ప్రభాతవార్త:**



స్తానిక రెవెన్యూ కార్యాలయంలో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు, క్యాస్ట్ సర్టిఫికెట్లపై ఎలాంటి విచారణ లేకుండా కుటుంబంలో ఉద్యోగాలు, పించన్లు, ఆరు ఎకరాల పొలం పైగా ఉన్న ఎలాంటి విచారణ చేయకుండా సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిబట్టి చూస్తే రెవెన్యూ అధికారులు ఎలా పనిచేస్తున్నారో అర్థం అవుతున్నది. ఆ సర్టిఫికెట్లు పొందిన వారే డియస్సీలో ఇప్పటికే కాల్ లెటర్లు వచ్చాయి. తక్కువ మార్కులు వచ్చిన ఈడబ్ల్యూఎస్ కింద అప్లై చేసుకున్న వారికి డిఎస్సీలో కాల్ లెటర్లు రావడం ఇదేమిటి నిజమేనా వారు అన్యాయం చేసి ఇలాంటి వారిని రెవెన్యూ అధికారులు ప్రోత్సాహిస్తూ కింది స్థాయి నుండి ఎలాంటి విచారణ చేయకుండా సర్టిఫికెట్లను జారీ చేయడం పత్తికొండ రెవెన్యూ డివిజన్లో సర్టిఫికెట్లు వెరిఫికేషన్‌లో పూర్తిగా అధికారులు విఫలం చెందారు. వీళ్ళకి వేలకు వేలు ప్రభుత్వ పించ,న్ పొందుతూ కలాలు,భూములు ఎక్కడ ఉన్నా ఇలాంటి ఇలా సర్టిఫికెట్లు ఇవ్వడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కింది డియస్సీ అభ్యర్థులకు వచ్చిన దానిపై పూర్తిగా విచారణ చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

## శక్తియాప్ అపదలో తోడు

**మహానంది, ఆగష్టు 30, ప్రభాతవార్త ః**



శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే అపదలో మరో వ్యక్తి తోడు ఉన్నట్టేని నంద్యాల శక్తిటీమ్ కానిస్టేబుల్లు డిఎన్ ప్రసాద్,వెంకటేశ్వర్లు, మహామ్మద్ రఫీలు అన్నారు. శనివారం నంద్యాల ఏఎస్పీ మందజావలి అదేశాల మేరకు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు శక్తియాప్ చట్టాలు 100, 110, 1930, రోడ్డు భద్రత నియమాలు, సైబర్‌నేరాలు, బాల్య వివాహాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు అపద కలిగితే ఎవరైనా పిలవాలి ఎలా పిలవాలి ఎవరిని పిలవాలి అనే సందేహాలు వస్తుంటాయని అపద కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే క్షణాల్లో సహాయం అందిచేందుకు సిద్దంగా ఉంటారన్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా శక్తియాప్‌ను రూపొందించిన దీని ద్వారా అపద సమయంలో వున్న వారి లైవ్ లోకేషన్ విడియో సైతం పోలీసులకు చేరుతుందన్నారు. ప్రతిఒక్కరు తమ ఫోన్లో శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని అపద సమయంలో వినియోగించుకోవాలన్నారు.

## కార్మికులు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షుడు యేసురత్నం పిలుపు**

**పగిడ్యాల, ఆగస్టు 30,ప్రభాతవార్త :**



కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలనీ నంద్యాల జిల్లా సిఐటియు అధ్యక్షుడు యేసురత్నం ఫిలుపు నిచ్చారు. శనివారం మహిళా సమాఖ్య భవనంలో సిఐటియు 2వమహాసభకు టి.గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా జిల్లా సిఐటియు అధ్యక్షుడు యేసురత్నం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్ మాట్లాడుతూ గత 11యేళ్లనుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నాయనీ, బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల్లో చీలిక తెచ్చి పాలన సాగిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ కార్మిక విధానాలు అమలు చేస్తుందన్నారు. పెట్టుబడిదారులకు అడ్డంగా దోచిపెడుతుందనీ, 29కార్మిక చట్టాలను మార్పుచేసి4లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు. ఉన్న పెన్షన్‌పోయిందనీ, అసంఘటిత కార్మికులకు కనీసవేతనాలు లేవనీ, పిఎఫ్, ఈఎస్ బోనస్‌లు అమలు కావడం లేదన్నారు. స్కీం కార్మికుల సంక్షేమబోర్డులు రెగ్యూలర్‌గా నిర్వహించాలి, కానీ ఈ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు చెల్లించడంలేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు రక్షణపూర్తిగా పోయిందనీ, ప్రభుత్వం పాలకులే యజమాన్యాల పక్షాన చేరి పరిశ్రమల్లో ఎటువంటి తనిఖీలు చేయకపోవడంతో తరచుగా ప్రమాదాల్లో కర్మికులు ప్రాయణాలు పోతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. హామీల అమలు కోసం కార్మికులు సంఘటితంగా పోరాడాలన్నారు. సిఐటియు మండల కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా బాబు, ఉపాధ్యక్షురాలుగా సాజిదాబేగం, కార్యదర్శిగా డి.కృషిద్బి, సహాయకార్యదర్శిగా సావిత్రి, శోభారిణి తోపాటు ఐదుమంది కమిటీ సభ్యులూ ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు నాయకులు ఎస్ ఉస్మాన్‌భాష, శ్రీనివాసులు, అంగన్వాడీ , ఆశవర్కర్లు, వరలక్ష్మి, భారతి, సుధారాణి, ప్రభావతి, సునీత, స్వప్న, రాణణ, రమనణమ్మ, సరోజమ్మ, పాల్గొన్నారు.

## వినాయకుని లడ్డు ప్రసాదం వేలంలో లక్షా పదివేలు

**ఆళ్లగడ్డ, ఆగష్టు 30, ప్రభాతవార్త ః**



ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలంలో శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శ్రీవినాయకస్వామికి భక్తులు విశేషపూజలు నిర్వహించారు. చేరవచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. అనంతరం వినాయకుని లడ్డు వేలం పాటలో అహోబిలంకు చెందిన సోక్కం వెంకటరమణ రూ.1,10,000లకు వేలం పాటలో కైవసం చేసుకున్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలి

**కొత్తపల్లె, ఆగష్టు 30, ప్రభాతవార్తః**




రైతులు పంటపొలాల్లో రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం రైతులకు తెలిపారు. ఆమె శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లె రైతు సేవా కేంద్రంలో రైతులకు నానో యూరియా, నానో డిఏపీ మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కేవలం ఎరువుల మీద మాత్రమే అధారపడకుండా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గుచూపాలని నానో యూరియా, నానో డిఏపీలను రైతులు వేసుకోవాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల న త్రజని ఎరువుల వినియోగసామార్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. పంట ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచుతుందని యూరియా ఎరువు వినియోగాన్ని 50 శాతం వరకు తగ్గిస్తుందన్నారు. అలాగే పంటల ఆరోగ్యాన్నిమెరుగుపరుస్తుందని రైతులకు లాభాన్ని పెంచుతుందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసులు, నాగశ్రీ, రైతుసేవా సిబ్బంది జావీద్, నరసింహా, వాజిద్, మన గ్రోమోర్‌సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరు కృషి చేయాలి

**- సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ**

**ఆదోనిలీగల్, ఆగస్టు30, ప్రభాతవార్త;**



బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఆదోని సీనియర్ సివిల్ జడ్జి యజ్ఞ నారాయణ పేర్కొన్నారు. శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కౌతాళం మండలంలోని కామవరం గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. జడ్జి పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని, బాల్యవివాహాల వల్ల ఆడపిల్లలు ఇబ్బందులు పడతారన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలన్నారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అలాగే ప్రతిఒక్కరూ చట్టాల గురించి, హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇంద్రావతి, న్యాయవాది వీరేశప్ప, సర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రుల సందర్భంగా మండపాల పర్యటన

**కర్నూలు విద్య, ఆగష్టు 30, ప్రభాతవార్తః**



కర్నూలు నగరంలో శ్రీశ్రీశ్రీ గణేష్ మహోత ్సవ కేంద్ర సమితి ఆధ్వర ్యంలో శ్రీవినాయక అమరావతేశ్వర దేవాలయం మాసమసీదు కర్నూలు గ్రామీణ ప్రఖండ నిమజ్జన సభ్యులు బంజరా కాలనీ మమత నగర్ మండపాల కమిటీ సభ్యులతో స్వాతంత్ర్య సమరయోధుల గురించి సాంస్కృత కార్యక్రమాలు చేయాలని ప్రతిరోజు సాయంత్రం 7 గంటలకు హారతి ఇవ్వగలరని వివరించడం జరిగింది. వేణుగోపాల్, రాజ్‌గౌడ్, ఆశోక్, వీరన్న గౌడ్, లవన్ గౌడ్, గణేష్ తెలుగు వెంకటేష్ నిమజ్జన కమిటీ సభ్యులు బెస్త ఈరన్న, కురువ శివ, రంగనాథ్ సింగ్, మహేష్ సుభాష్‌రెడ్డి, పివి నాగరాజు, హార్షవర్ధన్, అఖిల్, తరుణ్, ఆనంద్, రాకేష్ పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1నుండి కళారాధన సాంస్కృతిక పోటీలు

**నంద్యాల టెక్కె, 30 ఆగస్టు, ప్రభాతవార్త:**



నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1నుండి 14వ తేది వరకు సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు కళారాధన సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మదుసూదన్‌రావు, డాక్టర్ జి.రవికృష్ణలు తెలిపారు. నంద్యాలలో కళారాధన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శనివారం వివరాలను వెల్లడించారు. నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ, లయన్స్‌క్లబ్ సంయుక్త నిర్వహణలో స్వాతంత్ర్య దినోత్స వేడుకలను పురస్కరించుకుని ప్రతి ఏటా పాఠశాల విద్యార్థులకు మాతృభూమికి కళార్చన సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత 24 సంవత్సరాలుగా 75విభాగాలల్లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిలలో చిత్రపట విశ్లేషణ, కవితా గానం, శ్లోకాల పఠనం, వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, శాస్త్రీయ, జానపద, ఆధునిక నృత్య పోటీలతో పాటు ఇతర విభాగాలల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశభక్తి భావాలను పెంపొందించే ఉద్దేశ్యంతో నిర్వహించే ఈ పోటీలలో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని వివరాల కొరకు 8142962974, 6300715927 సంప్రదించాలని కోరారు. ఈసమావేశంలో నిర్వాహక కార్యదర్శులు రవిప్రకాష్, శ్రీకాంత్, రంగనాథ్, అన్నెం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## మన డబ్బులు - మన లెక్కలుపై అవగాహన

**పగిడ్యాల, ఆగస్టు 30, ప్రభాతవార్త :**



మన డబ్బులు - మన లెక్కలు అనే అశంపై విఓల సమావేశంలో పొదుపు మహిళా సభ్యులకు అవగాహన కార్యక్రమము మండల కేంద్రమైన పగిడ్యాలలో శనివారం ఎపిఎం కళావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమములో సెర్ప్ ఐబీ పిఎం శ్రీధర్‌రావు, నంద్యాల జిల్లా డీపిఎం ఐబీ ఫైనాన్స్ నాయక్, ఎపిఎం ఐబీ జిల్లా నుండి పుణ్యవతి మహిళలకు అవగాహన కల్గించారు. మహిళల పలుప్రశ్నలకు సమాధానం ఇస్తూవారి అనుమాలకు నివృతి కల్గించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు శ్రీనివాస్, సర్ణలత, ఎల్‌సి సుమతి, ఇస్మాయిల్, అకౌంటెంటు నాగకుమారి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నిర్మల, విఓఎలు నాగరాజు, తులశమ్మ, శివ, మమత, అనంతమ్మ, రమణ హాజరయ్యారు.

## ఎడవలిలో వినాయకుడి లడ్డు రూ.25,500

**- లడ్డు వేలం దక్కించుకున్న ఆకుల నారాయణ కుమారులు**

**మద్దికెర, ఆగస్టు30, ప్రభాతవార్త ;**



మండలంలోని ఎడవలి గ్రామంలో జై గణేష్ యూత్ నిర్వహించిన వినాయకుడి దగ్గర నిమజ్జనం రోజున లడ్డు వేలం పాటను శనివారం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆకుల నారాయణ కుమారులు ఆకుల మోహన్, ఆకుల తిమ్మప్పలు రూ.25,500కు లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ప్రతియేటా తాము గణేష్ లడ్డు వేలంలో పాల్గొంటామని, గణనాథులను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని పాటదారులు తెలిపారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణం

**- తహసీల్దార్ రమాదేవి**

**మంత్రాలయం, ఆగస్టు 30, ప్రభాతవార్త ;**



ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సర్వసాధారణమని తహసీల్దార్ రమాదేవి అన్నారు. శనివారం సా ్థనిక తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న నూర్‌అహ్మద్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నూర్ అహ్మద్ స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడం గర్వకారమన్నారు. 40 సంవత్సరాలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్‌లో భగవంతుడు నూర్ అహ్మద్‌కు ఆయురారోగ్యాలు ఇవ్వాలని కోరారు. అనంతరం నూర్ అహ్మద్ దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, ఎస్ఐ శివాంజిల్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీకి ఎంపికైన ఉద్యోగిని సన్మానించిన వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు

**మంత్రాలయం, ఆగస్టు30, ప్రభాతవార్త;**



మంత్రాలయం మండలంలోని వగరూరు గ్రామానికి చెందిన కురువ మల్యాల లక్ష్మన్న డీఎస్సీలో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌లో 52వ ర్యాంకు సాధించి ఉద్యోగం సంపాదించాడు. ఈ సందర్భంగా శనివారం కురువ మల్యాల లక్ష్మన్నను వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.ప్రదీప్‌రెడ్డి అభినందించారు. వైఎస్సార్సీపీ నాయకునికి, లక్ష్మన్నను పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మన్న మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వెళ్లాలని లక్ష్యం పెట్టుకుని కష్టపడి చదివానని, తమ కుటుంబ సభ్యులు తనకు ఎంతో సహాయ సహకారాలు అందించి ప్రోత్సాహాన్ని అందించారని తెలిపారు. తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం మండల వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి విశ్వనాథరెడ్డి, వైసీపీ నాయకులు బూదూరు లక్ష్మినారాయణరెడ్డి, వగరూరు సర్పంచ్ లింగారెడ్డి, కోలేమబాషా, రంగన్న, లక్ష్మన్న, ఉసేని, రామంజి, రమేష్ పాల్గొన్నారు.

# సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కోసం కృషి చేస్తా : ఎమ్మెల్సీ

**ఆదోని ఆగస్టు 30 ప్రభాతవార్త.**



రెండో ముంబై గా పిలవబడే 150 ఏళ్ల చరిత్ర కలిగిన ఆదోనిలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు. శనివారం ఆదోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఆదోని ప్రజల దాహార్తి తీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ పూర్తిస్థాయి మరమ్మత్తుల కోసం రూ. 70 కోట్లు అవసరం ఉందని అధికారులు ప్రతిపాదనలు పంపడం జరిగిందనీ సెప్టెంబర్ రెండో వారంలో జరిగే అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల్లో సీఎం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదలుపెట్టిన టిడ్కో ఇళ్ల కోసం క్యాబినెట్లో బడ్జెట్ కేటాయించడం జరిగిందని త్వరలోనే లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ఇళ్లను అప్పజెప్పడం జరుగుతుందని తెలిపారు. ప్రమాదంగా మారిన ఆదోని పాత ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి టిడిపి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహకారంతో కేంద్ర రైల్వే మంత్రిని కలిసి యుద్ధ ప్రాతిపదికన ఓల్డ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆదోని మెడికల్ కళాశాల పై సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం కౌన్సిలర్లు మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా జిల్లాల ఏర్పాటుకు కసరత్తు చేస్తుందని అందులో భాగంగా ఆదోనిని జిల్లా కేంద్రంగా ప్రకటించే అవకాశం ఉందని, జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నిధులు కేటాయించే అవకాశం ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్ అమలు అయితే ఆదోనిలో శాశ్వతంగా ట్రాఫిక్ సమస్య తీరుతుందని, నిధుల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. పట్టణంలో అభివృద్ధి పనులు జరగడంలో జాప్యం జరుగుతుందని సంబంధించిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతోనే అభివృద్ధి పనులు జరగడం లేదని నా దృష్టికి రావడం జరిగిందని కాంట్రాక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కృషిచేసి పట్టణంలో అభివృద్ధి పనులు జరిగేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పట్టణంలో ఓటర్ లిస్ట్ లో తప్పులు ఉన్నాయని మున్సిపల్ కౌన్సిలర్లు దృష్టికి తీసుకొచ్చారని ఓటర్ లిస్ట్ సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పార్టీలకు అతీతంగా నిబద్ధతతో ఓటర్ లిస్టును వార్డులవారీగా తయారు చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ఆధోనిని అభివృద్ధి పథంలో నడిపేందుకు పాటుపడి వారధిలా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# బైబై..గణేశా..!

- గంగమ్మ ఒడిలో గణనాథుడు
- లడ్డూ వేలంలో ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు
- భారీ వర్షంలోనూ నిమజ్జనం





**గడివేముల, ఆగస్టు30, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన గడివేములలో శనివారం నాడు గణనాథుని నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. తదియ రోజు నుంచి కొలువుదీరిన గణనాథుడు ఐదు రోజులపాటు భక్తులు పూజలు అందుకుని శనివారంనాడు గంగమ్మ ఒడిలోకి చేరుకున్నాడు. మండలకేంద్రంలో దాదాపుగా 13కి పైగా గణనాథుల ప్రతిమలు ఉంచడంతో నిమజ్జన కార్యక్రమానికి భక్తులు భారీ ఎత్తున కదిలి వచ్చారు. మొదటగా వినాయకునికి పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో యువకులు భారీ ఎత్తున పాల్గొని రంగులు చల్లుకుంటూ టపాసులు పేల్చుతూ నిమజ్జన కార్యక్కమం కొనసాగించారు. యువత, ప్రజలు ఎంతో ఉత్సాహంతో లడ్డూ వేలం పాటలో పాల్గొన్నారు. ఈ యేడాది లడ్డూ వేలంలో గడివేముల గ్రామానికి చెందిన బిడుదూరి రమణారెడ్డి రూ.40 వేలకు పవిత్రమైన లడ్డును సొంతం చేసున్నారు. గణపతి నిమజ్జనం భారీ వర్షాన్ని సైతం లెక్కజేయకుండా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిమజ్జనములో నిబంధనలు పాటించకపోతే చర్యలు

**కోవెలకుంట్ల, ఆగస్టు 30,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల పట్టణంలోనే నేడు వినాయకనిమజ్జనము జరుతుందని ఈ నిమజ్జనములో నిబంధనలు పాటించక పోతే చర్యలు తీసుకోవడము జరుగు తుందని సిఐ హనుమంతునాయక్ చెప్పారు. శనివారము అయనవిలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 27వ తేదిన సర్కిల్ పరిదిలో అన్ని గ్రామాల్లో కలిపి 190 విగ్రహానలు ప్రతిష్టించారు.అయితే శుక్రవారము మూడవ రోజున గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని విగ్రహాలు నిమిజ్జనము చేశారని చెప్పారు. ఒక్క కోవెలకుంట్ల పట్టణంలో మాత్రమే నేడు నిమజ్జనముకార్యక్రము జరుగుతుందని చెప్పారు.అయితే ఈ నిమజ్జనములో పోలీసులు చెప్పిన నిబంధనలు పాటించక పోతేచర్యలు ఉంటాయని చెప్పారు. ముఖ్యంగా విగ్రహాల వెంట డిజె, అసభ్యనృత్యాలు గాని ఉండరాదని అలాగే కుందూనదిలో వద్ద అరు బయటనే స్నానాలు చేయాలని చెప్పారు. దానికియసంబందించి గ్రామ పంచాయితీ అన్ని ఏర్పాటు చేసిందన్నారు.పోలీసుల హెచ్చరికలు పాటించక పోతే మీరేనష్ట పోతారని చెప్పారు. ముఖ్యంగా వర్షాలు కురుస్తున్నాయి దీనికి తోడు కుందూ నది చాలా ఉద్ధృతంగా ప్రవహిస్తుందని ఏ చిన్న పొర పాటు జరుగకుండా కమిటి కూడా బాద్యత తీసుకోవాలని చెప్పారు.

## వెల్దుర్తిలో ఘనంగా వినాయక నిమజ్జనం

- యువత చిందులు,మహిళల కోలాటాల నడుమ గణనాథుల ఊరేగింపు..



**వెల్దుర్తి,ఆగస్టు30,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలో వినాయక నిమజ్జనం ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వినాయక విగ్రహాలకు ఆయా మండపాల వద్ద భక్తులు ఎక్కువ సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.మహిళల కోలాటాలతో వినాయక విగ్రహాలను ట్రాక్టర్లపై కూర్చొబెట్టి ఊరేగింపు చేశారు.ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఊరేగింపు ట్రాక్టర్లలో ఉన్న ప్రసాదాన్ని భక్తులకు అందించారు.యువత రంగులు చల్లుకొని,విచిత్ర వేషాధారణతో చిందులు వేశారు.పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా లద్దగిరి రహదారిలో ఉన్న హంద్రీనీవా కాలువలో గణనాథుల నిమజ్జనం చేశారు.ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాను మధ్యాహ్నం నుంచే నిలిపివేశారు.నిమజ్జనం అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు ఆధ్వర్యంలో వెల్దుర్తి ఎస్సై జి.అశోక్,క్రిషగిరి ఎస్సై,పోలీస్‌సిబ్బందితో బందోబస్తు చర్యలు చేపట్టారు.

## యస్ సి మరియు యస్ టి చట్టంపై.. అవగాహన సదస్సు



**కర్నూలు ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి ;**
ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనల మేరకు కర్నూలు కే వి ర్ డిగ్రీ కళాశాల క్లస్టర్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వి. వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కు ముఖ్య అధితిగా కర్నూలు సిబిఐ జిల్లా జడ్జి శోభా రాణి హాజరయ్యారు. జడ్జి మాట్లడుతూ లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం మరియు మాదక ద్రవ్యాల నిరోధక చట్టం, పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, ర్యాగింగ్ చట్టం, పై అవగాహన కల్పించారు. లీగల్ సర్వీసెస్ యూనిట్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు మాట్లడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమాని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వి. రంగా రెడ్డి, కన్వీనర్ ఎస్సి/ ఎస్టీ సెల్ డాక్టర్ ఎస్. శైలజ, తెలుగు లెక్చరర్ జయ సుశీల, కల్పన లు విద్యార్థులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు.

**ఆదోని ఆగస్టు 30 ప్రభాతవార్త**
పట్టణంలోని కల్లుబావి నందు రైతులకు అలాగే అటువైపు తిరుగుతున్న ప్రధాన రహదారి ఇటీవల కురిసిన అధిక వర్షాల వల్ల రస్తా తీవ్ర ఇబ్బందిగా ఉండడంతో కాలనీవాసులకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి గత పది రోజుల క్రితం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసెఆదికృష్ణమ్మ ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు రైతులు ప్రజలు రహదారికి మట్టి గరుసు వేయించి బాగు చేయాలని కోరడంతో వారి కోరిక మేరకు గుడిసె కృష్ణమ్మ శనివారం రస్తాను ఎర్ర మట్టి వేసి బాగు చేయించడం జరిగినది. దీంతో రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది

# కుప్పం చివరి ఆయుకట్టు వరకు.. కృష్ణాజలాలు

- ఇది మరుపురాని ఘట్టం
- నందికొట్కూరు ప్రాంత రైతుల త్యాగ ఫలం
- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య



**నందికొట్కూరు,ఆగస్టు 30,ప్రభాతవార్త:**
రాయలసీమ ముఖద్వారమైన నందికొట్కూరు మల్యాల హంద్రీనీవా సుజల స్రవంతి నుండి కుప్పం చివరి ఆయుకట్టు వరకు కృష్ణాజలాలను తరలించడం వెనుక నందికొట్కూరు ప్రాంత రైతుల త్యాగఫలం ఎంతో ఉందని ఇది మరుపురాని ఘట్టమని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. శనివారం కుప్పం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పరమసముద్రం వద్ద ప్రత్యేక పూజలు చేసి నీటిని విడుదల చేశారు. ఈ సంధర్భంగా మల్యాల హెచ్ఎన్ఎస్ఎస్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి జలహారతి ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసుల దశాబ్దాలనాటి కల సాకారమయింది అన్నారు.1987లో అన్న ఎన్టీఆర్ హంద్రీనీవాకు శ్రీకారం చుడితే నేడు సి.ఎం. చంద్రబాబు సారధ్యంలో పూర్తి అయిందని తెలిపారు. గత వైసిపి పాలనలో ప్రాజెక్టులకు పైసా ఖర్చు చేయలేదని, 2023 జనవరిలో యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్‌బాబు అధికారం చేపట్టగానే కుప్పం ప్రజలకు కృష్ణాజలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం కోట్లాది రూపాయలుఖర్చు పెట్టి దాదాపు ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చి రాయలసీమ చరిత్రలో నిలిచిపోయే నాయకుడిలా చంద్రబాబు కుప్పం ప్రజల హృదయాలలో స్థానం దక్కించుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వీరం ప్రసాద్‌రెడ్డి, యాదవ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ ముర్తుజావలి, టిడిపి నాయకులు మాంద్ర సురేంద్ర నాథ్‌రెడ్డి, హార్‌నాథ్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి,మహిళా టిడిపి నాయకురాలు మీనాక్షిదేవి, ప్రసన్న,డా.వనజ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగపు వైద్యులతో సమీక్ష సమావేశం

: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 30 ప్రభాతవార్త :**



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగపు వైద్యులు మరియు క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లతో క్యాజువాలిటీ కేసులు మరియు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.ఎమర్జెన్సీ విభాగానికి వచ్చిన ప్రతి పేషెంట్ ను క్షుణ్ణంగా పరిశీలించి వారికి అవసరమైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ లను ఆదేశించారు. క్యాజువాలిటీ విభాగంలో ప్రతిరోజు రౌండ్స్ నిర్వహించి క్యాజువాలిటీ విభాగంలో ఉండే పేషెంట్లకు ఐవి, క్యాత్ మరియు ఇన్వెస్టిగేషన్స్ కు సంబంధించిన ప్రాపర్ గా ట్రీట్మెంట్ అందే విధంగా చర్యలు చూసుకోవాలని క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లు మరియు నర్సింగ్ సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు.ఎమర్జెన్సీ విభాగంలో అవుట్ సైడ్ ఇన్వెసిగేషన్ పంపకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.ఎవరైనా అవుట్ సైడ్ ఇన్వెస్టేషన్ పంపితే వారికి శాఖ పరమైనపైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ఈ హాస్పిటల్ ఒపి మరియు ఐపీ డిశ్చార్జ్ మరియు క్లినికల్ మాడ్యూల్ కేసులు అన్నిటి పర్ఫామెన్స్ పెంచి అన్ని కేసులు ఈ హాస్పిటల్లో నమోదయ్యేటట్టు చూసుకోవాలన్నారు. క్యాజువాలిటీ విభాగం నుంచి వచ్చే ఎమర్జెన్సీ కేసులు సంబంధిత విభాగాలు త్వరగా షిఫ్ట్ అయ్యే విధంగా చూసుకునే బాధ్యత డి ఏ ఎస్ మరియు క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ లు (సీఎంఒ) బాధ్యతలు తీసుకునే విధంగా ఆదేశాలు జారీ చేశామన్నారు. నైట్ టైం లో సర్ప్రైజ్ విజిట్ చేయనున్నట్లు తెలిపారు అనంతరం విధుల్లో లేని వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు.క్యాజువల్టి విభాగంలో డ్యూటీ అసిస్టెంట్, డి ఏ పి ఫిజీషియన్, డి ఓ ఎస్ సర్జన్, ఆర్థో, విధుల్లో ఉండేటట్టు చూసుకోవాలన్నారు, లేనియెడల వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ఉన్నట్లు తెలిపారు.ఆసుపత్రిలో క్యాజువల్టి విభాగం ఎప్పుడు రద్దీగా ఉండే వేళల్లో డాక్టర్స్ అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధించిన వైద్యులను ఆదేశించినట్లు తెలిపారు.ఆసుపత్రి క్యాజువల్టీ విభాగంలో డ్యూటీ అసిస్టెంట్స్ లేకపోతే తనకు సమాచారం ఇవ్వాలని క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్స్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంలు, డా.శ్రీరాములు, ఇంచార్జ్ సిఎస్ఆర్ఎంఒ, డా.వెంకట రమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ, డా.పద్మజ, ఎమర్జెన్సీ విభాగపు వైద్యులు డా.రామ్ శివ నాయక్, డా. సుబ్రహ్మణ్యం, మరియు క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్లు, ఆసుపత్రి ఏడి మల్లేశ్వరమ్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, శ్రీమతి.సావిత్రి బాయి, తదితరులు పాల్గొన్నారు.


## న్యూ మాడ్యూల్.. లీగల్ సర్వీసెస్ క్యాంప్



**కర్నూలు ఆగస్టు 30 ప్రభాతవార్త ప్రతినిధి :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, జి. కబర్థి, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారి సూచనల మేరకు బి. లీలా వెంకట శేషాద్రి, సెక్రటరీ కంసీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు వారు ఓర్వకల్ పొదుపు భవన్ నందు నల్సా పథకములపై "న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపు" నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలు, ఆకృత్యాలు, బాల్య వివాహాలు, దళిత గిరిజనులపై అత్యాచారాలు, కుల దూషనలు, దాడులను అరికట్టాలంటే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలు చేస్తే తల్లిదండ్రులపై, ప్రోత్సాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. నల్సా( గిరిజన హక్కుల రక్షణ మరియు అమలు) పథకం, 2015,నల్సా (సంవాద్‌అట్టడుగు వర్గాలకు చెందిన, బలహీన వర్గాలకు చెందిన సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం)పథకం, 2025, నల్సా (ఆశాపిల్లల కోసం పిల్లలస్నేహపూర్వక చట్టపరమైన సేవలుబాల్య వివాహలను నిర్మూలించడం 2025 , నల్సా (జాగృతి గ్రాస్ రూట్స్ సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025 లను వివరించారు.ఉచిత న్యాయ సహాయము, విద్యా హక్కు, 1098 హెల్ప్ లైన్, మహిళా హెల్ప్ లైన్ నంబర్ 181, న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456 మొదలు అంశాలను తెలియజేశారు. స్టాల్స్ ఏర్పాటు:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కర్నూలు వారు,డిస్టిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు, వైద్య ఆరోగ్యశాఖ వారు, కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు స్టాల్స్ లను ఏర్పాటు చేయడం జరిగినది. స్టాల్ ల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. నిర్మల, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ బి. రాధిక, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ హుస్సేనయ్య, సీనియర్ న్యాయవాది జయరాజ్,మానసిక నిపుణులు డాక్టర్ సుమంత్, డిస్ట్రిక్ట్ ఇమ్యూనైజషన్ ఆఫీసర్ నాగప్రసాద్, ఓర్వకల్ ఎంపీడీవో శ్రీనివాసులు , ఓర్వకల్ డిప్యూటీ తసీల్దార్ సతీష్ , ఓర్వకల్ యస్ ఐ సునీల్ కుమార్, ఓర్వకల్ మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఓంకార్ యాదవ్,డిస్ట్రిక్ట్ చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ శారద, కర్నూలు ఐసిడిఎస్ సిడిపిఓ అనురాధ, నన్నూరు హెల్త్ సెంటర్ డాక్టర్ కరుణ, ఓర్వకల్ ఏపి ఎమ్ లు శ్రీనివాసులు వెంకటరామిరెడ్డి, పురోహితులు పాస్టర్లు, కాజీలు మరియు వెలుగు,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ వర్కర్లు, సచివాలయం మహిళా పోలీసులు, మహిళలు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ ప్రాంగణాన్ని చదును చేయించిన బీసీ రాజారెడ్డి

: హర్షం వ్యక్తం చేసిన విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం



**బనగానపల్లె రూరల్, ఆగస్టు 30, ప్రభాతవార్త:**
వర్షాలకు బురదమయంగా మారి నడవడానికి ఇబ్బందిగా ఉన్న బనగానపల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం మొత్తాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితి సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి సొంత ఖర్చులతో చదును చేయించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పాఠశాల ప్రాంగణం బురదమయం కావడంతో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు నడవడానికి కూడా ఇబ్బంది పడుతుండేవారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు , విదిది చీఫ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు సమస్యను బీసీ రాజారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించారు. తమ సొంత ఖర్చులతో హెవీ వైబ్రేటర్ రోలర్ తెప్పించి పాఠశాల ప్రాంగణం మొత్తం చదును చేయించారు. పాఠశాల ప్రాంగణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడంతో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. సమస్యను తెలిపిన వెంటనే పరిష్కారం చూపినందుకు హెచ్ఎం శ్రీనివాసులు, విదిది చీఫ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు బీసీ రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉండ్రాలయ్య ఇక ఉంటామయ్య..

- నిమజ్జనోత్సవాల్లో ఆకట్టుకున్న చినా న్నరుల వేషధారణలు





**బేతంచర్ల, ఆగస్టు 30, ప్రభాతవార్తః**
పట్టణంలో మూడు రోజుల పాటు పూజలందుకున్న గణనాధులను శనివారం నిమజ్జనం చేస్తు ఉండ్రాలయ్య ఇక ఉంటామయ్య అంటూ పట్టణ వాసులు సెలవు పలికారు. ఉదయం పట్టణంలోని వివిధ కాలనీల్లో కొలువైన దాదాపు 70 గణేష్ విగ్రహాలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పట్టణ పురువీధుల గుండా ఊరేగుతూ ఆంజనేయస్వామి ఆలయం వద్ద చేరుకున్నాయి. అనంతరం ఆంజనేయస్వామి గణేష్ విగ్రహం కదలడంతో భారీ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిమజ్జన కార్యక్రమం రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. ఈసందర ్భంగా చిన్నారులు వేసిన నృత్యాలు, శక్తివేశాలు ఆకట్టుకున్నాయి. అలాగే చక్కభజన, కోలాటం, ఎంతగానో ఆకట్టుకున్నాయి. డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో సిఐ వెంకటేశ్వర్‌రావు వివిధ ప్రాంతాలకుచెందిన ఎస్ఐలు, సిఐలు భారీ బందోబస్తు మధ్య నిమజ్జనోత ్సవం ప్రశాంతంగా ముగిసింది.

## రాంకో వారి ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి



**కొలిమిగుండ్ల, ఆగస్టు 30, ప్రభాతవార్తః**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలో రూ.2.75 కోట్లతో రాంకో యాజమాన్యం నిర్మించిన ఫంక్షన్‌హాల్‌ను రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు మాట్లాడుతూ ఫంక్షన్‌హాల్ వంటపాత్రలకు, కుర్చీలకు దేనికైనా ఉపయోగించుకోవాలని ఆయన సొంత నిధులతో రూ.2 లక్షలు ఫంక్షన్‌హాల్‌కు ప్రకటించడం జరిగింది. ఈసందర ్భంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎస్ఆర్ నిధులతో శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవాలయం పున:రుద్ధరించడానికి రూ.7.50 కోట్లు సిఎస్ఆర్ నిధులు ఖర్చుచేయడం, కొలిమిగుండ్ల మండల ప్రజల సౌకర్యం కోసం రూ.2.75 కోట్లతో ప్రజలు ఉచితంగా కళ్యాణం చేసుకోవడానికి ఫంక్షన్‌హాల్ నిర్మించి రాంకో యాజమాన్యం ప్రజలకు అంకితం చేయడం జరిగిందన్నారు. రాంకో యాజమాన్యానికి కొలిమిగుండ్ల మండల ప్రజల తరుపున మంత్రి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో రాంకో ప్రతినిధులు ప్రసిడెంట్ రామరాజు, వైస్ ప్రసిడెంట్ మీనాక్షీనాయుడు, జనరల్ మేనేజర్ రవికుమార్, భరత్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు విఆర్ లక్ష్మీరెడ్డి, అంబటి జయలక్ష్మీరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, పి వెంకటమల్లారెడ్డి, తోట శివారెడ్డి, తదితర రాంకో ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిన్నవంకల్లో అదును తప్పిన బైకు ఉత్తరప్రదేశ్ వ్యక్తి మృతి

**కోవెలకుంట్ల, ఆగస్టు 30,ప్రభాతవార్త**



కోవెలకుంట్ల మండలంలోని రేవనూరు పోలీసుస్టేషన్ పరదిలోని వల్లంపాడులోని చిన్న వంక వంతెలో మోటారు బైకు అదపు తప్పి వాగులో పడటముతో ఉత్తరప్రదేశ్‌కు చెందిన రాజశేఖరు (26) అనే యువకుడు మృతి చెందినట్లు రేవనూరుయస్ఐ భూపాల్ చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు ఉత్తర ప్రదేశ్ కు చెందిన కొంత మంది యువకులు మన రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో నూతన భవనాలకుపిఓపి చేస్తుంటారు వీరు నంద్యాలో నివాసముంటు గ్రామీణప్రాంతాలో పనులు చేసుకునిసాయంత్రము తిరిగి నంద్యాలకు చేరుకుంటారు. అందులో బాగంగా రాజశేఖరు, మరోక వ్యక్తి చిన్నకొప్పెర్ల గ్రామంలో రమణారెడ్డికి చెందిన నూతన భవనములో పిఓపి చేస్తున్నారు.అనునిత్యము నంద్యాల నుండి చిన్నకొప్పెర్లకు వచ్చి పనులు చేసి తిరిగి నంద్యాలకు చేరుకుంటున్నారు. అపరంపరంలో శనివారము ఉదయం బైకు మృతుడు రాజశేఖరు మరొక వ్యక్తి బైకుపై వస్తు వల్లంపాడు చిన్న వంతెన దాటుతుండగా మోటారు బైకు అదుపు తప్పి వాగులో పడింది.దీనితో బైకుతో సమా ఇద్దరు వాగులోమునిగి పోయారు. అయితే ఒక వ్యక్తి ఈదుకుంటు బయటకు చేరుకుని మృత్యుంజయుడు అయ్యాడు, రాజశేఖరు అనే వాగులో నే మృతి చెందాడు, వల్లంపాడు సర్పంచు జగదీశ్వరరెడ్డి నేతృత్వంలో ఈతగాళ్లు వాగులో వెదికి రాజశేఖరు శవాన్ని బయటకు తీశారు. రేవనూరు యస్ఐ భూపాల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘర్షణలో వ్యక్తి మృతి

**క్రిష్ణగిరి, ఆగస్టు 30, ప్రభాతవార్త :**
మండల పరిదిలోని పుట్లూరులో గ్రామంలో ఉప్పరి మౌలాలి, లక్ష్మీనరసింహ మధ్యన జరిగిన ఘర్షణలో ఉప్పరి మౌలాలి(58) అనే వ్యక్తి మృతి చెందినాడు.పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం ఉప్పరి మౌలాలి, లక్ష్మినరసింహకు ఈనెల 26వతేదిన రాత్రి ఘర్షణ జరిగింది.గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుచూ శనివారం మృతి చెందినాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు.